ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 30.06.2024 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. పొగాకు రైతులు, పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ హామీ ఇచ్చారు.
2. యుగ యుగీన్ భారత్ మ్యూజియం దేశ ప్రగతికి, ఘనమైన వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు.
3. ఆకాశవాణిలో ఈ ఉదయం 11 గంటలకు ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకుంటారు.
4. ICC పురుషుల T20 క్రికెట్ ప్రపంచ కప్ 2024 ను భారత్ కైవసం చేసుకుంది. దక్షిణాఫ్రికాను 7 పరుగుల తేడాతో ఓడించి ప్రపంచ విజేతగా నిలిచింది.

------------------------------------

**GOYAL-TOBACCO FARMERS**

పొగాకు రైతులు, పరిశ్రమల సమస్యలను కేంద్ర ప్రభుత్వం త్వరలో పరిష్కరిస్తుందని కేంద్ర వాణిజ్య, పరిశ్రమల మంత్రి పీయూష్ గోయల్ హామీ ఇచ్చారు. హైదరాబాద్ లో నిన్న రాత్రి పొగాకు రైతులు, పరిశ్రమల ప్రతినిధులతో ఆయన సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, రైతుల ప్రయోజనాలను పరిరక్షించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. నిర్దేశించిన పరిణామాన్ని మించి ఉత్పత్తి చేసే పొగాకుపై విధించే పెనాల్టీ ని మాఫీ చేసేందుకు అన్ని విధాలా కృషి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. పొగాకు రైతులు బ్యాంకుల నుంచి తీసుకునే రుణాలపై వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధి నుంచి 3 శాతం వడ్డీ రాయితీ కల్పించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని కూడా పీయూష్ గోయల్ చెప్పారు. పొగాకు రైతుల రిజిస్ట్రేషన్ చెల్లుబాటయ్యే కాలపరిమితిని ప్రస్తుతం ఉన్న ఏడాది నుంచి మూడేళ్ళకు పెంచుతున్నట్లు, ఈ పెంపు - వచ్చే పొగాకు సీజన్ నుంచీ అమలవుతుందనీ మంత్రి వెల్లడించారు. రిజిస్ట్రేషన్ కోసం రైతులందరూ ఆన్ లైన్ లో దరఖాస్తు చేసుకునే సదుపాయం కల్పిస్తున్నట్లు, అయితే చిన్నరైతుల ప్రయోజనాల కోసం ఆఫ్-లైన్ పద్ధతి కూడా కొనసాగుతుందనీ మంత్రి వివరించారు. పొగాకు బోర్డులో సిబ్బంది కొరత సమస్యను వెంటనే పరిష్కరిస్తామని కూడా మంత్రి హామీ ఇచ్చారు.

**MSL**

**------------------------**

**NEW NATIONAL MUSEUM OF INDIA**

యుగ యుగీన్ భారత్ మ్యూజియం భారతదేశ ఘనమైన వారసత్వానికి నిదర్శనంగా నిలుస్తుందని కేంద్ర సాంస్కృతిక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ చెప్పారు. న్యూఢిల్లీలో యుగ యుగీన్ భారత్ మ్యూజియంలో నాలుగు రోజు పాటు జరిగిన సామర్థ్యం పెంపుదల వర్క్ షాప్ లో మాట్లాడుతూ మంత్రి... ప్రజల కోసం, ప్రజల చేత, ఏర్పాటు చేసిన మ్యూజియం ఇది అని అన్నారు. న్యూ ఢిల్లీలోని రైసినా హిల్‌కు సమీపంలో సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్ట్‌లో భాగంగా నార్త్ అండ్ సౌత్ బ్లాక్‌లో కొత్త నేషనల్ మ్యూజియం ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేయనున్నారు. 1 లక్షా 54 వేల చదరపు మీటర్ల విస్తీర్ణంలో ఈ మ్యూజియంను నిర్మిస్తారు. ప్రపంచంలోనే అతిపెద్ద మ్యూజియంగా నిలవనుంది. ఫ్రాన్స్ సహకారంతో ఈ మ్యూజియాన్ని అభివృద్ధి చేస్తారు.

ఈ కార్యక్రమంలో సాంస్కృతిక మంత్రిత్వ శాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ మాట్లాడుతూ, ఈ మ్యూజియం భారతదేశ గొప్ప కళ, సంస్కృతి వారసత్వాన్ని ప్రదర్శిస్తుందని అన్నారు. ఈ మ్యూజియం రాబోయే తరాలకు స్ఫూర్తినిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**NSD**

----------------------

**MORN. PM-MANN KI BAAT**

ఈరోజు ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారమయ్యే 'మన్ కీ బాత్' కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశ, విదేశాల ప్రజలతో తన మనసులోని ఆలోచనలను పంచుకుంటారు. ఇది ప్రతి నెల ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో భాగంగా 111వ సంచిక. నరేంద్రమోదీ వరుసగా మూడోసారి

ప్రధానమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ప్రసారమయ్యే తొలి మన్ కీ బాత్ సంచిక ఇదే. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్‌వర్క్, ఏఐఆర్ న్యూస్ వెబ్‌సైట్, మొబైల్ యాప్‌లో ప్రసారమవుతుంది. ఎఐఆర్ న్యూస్, డీడీ న్యూస్, పిఎంఓ, సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖకు చెందిన యూట్యూబ్ ఛానెళ్ళలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. మన్ కీ బాత్ హిందీ ప్రసంగం ప్రసారమైన వెంటనే తెలుగులో ఆకాశవాణి అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

------------------------------

**CIVIL AVIATION -  DELHI**

ఢిల్లీ టెర్మినల్ 1 నుండి నిర్వహించాల్సిన ఫ్లైట్‌లను ఐజిఐ విమానాశ్రయంలోని టెర్మినల్స్ 2,  3కి మార్చినట్లు కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ తెలిపింది. సోషల్ మీడియా పోస్ట్‌లో, ఈ విమానాలు నిన్న టెర్మినల్స్ 2,  3 నుండి కార్యకలాపాలను ప్రారంభించాయని మంత్రిత్వ శాఖ తెలిపింది.

**NSD**

---------------------

**BIHAR CBI NEET**

బీహార్‌లో, నీట్ యూజీ ప్రవేశ పరీక్ష ప్రశ్నపత్రం లీక్ కేసులో అరెస్టయిన ముగ్గురు నిందితులను తదుపరి విచారణ కోసం సీబీఐ పాట్నాకు తరలించింది. ఈ కేసులో జార్ఖండ్‌లో అరెస్టయిన ముగ్గురు నిందితులను వైద్య పరీక్షల నిమిత్తం పాట్నాలోని ఆసుపత్రికి తరలించారు. ఈ కేసులో హజారీభాగ్ ఒయాసిస్ స్కూల్ పరీక్షా కేంద్రం ప్రిన్సిపాల్ ఎహసానుల్ హక్, వైస్ ప్రిన్సిపాల్ ఇంతియాజుల్ హక్, స్థానిక జర్నలిస్టు జమాలుద్దీన్‌లను సీబీఐ అరెస్టు చేసింది. సీబీఐ కోర్టు నుంచి రిమాండ్

పొందిన తర్వాత, విచారణ కోసం సిబిఐ వారిని పాట్నాకు తరలించింది. బీహార్ పోలీసుల నుండి కేసు దర్యాప్తును స్వీకరించిన తరువాత, CBI బీహార్, జార్ఖండ్ రాష్ట్రాల నుండి ఇప్పటి వరకు ఐదుగురిని అరెస్టు చేసింది.

**NSD**

----------------------------

**REV LADAKH-TANK ACCIDENT**

కేంద్రపాలిత ప్రాంతం లడఖ్ లోని వాస్తవ నియంత్రణ రేఖ వద్ద యుద్ధ ట్యాంకులో శిక్షణ పొందుతున్న ఐదుగురు సైనికులు మరణించారు. రివర్ క్రాసింగ్ ఎక్సర్ సైజ్ చేస్తుండగా ఈ ప్రమాదం జరిగిందని అధికారవర్గాలు తెలిపాయి.

**NSD**

---------------------

**MORN. T 20 WORLD CUP**

ICC పురుషుల T20 క్రికెట్ ప్రపంచ కప్ లో భాగంగా భారత్, దక్షిణాఫ్రికాను 7 పరుగుల తేడాతో ఓడించి ప్రపంచ కప్ 2024ను కైవసం చేసుకుంది. ముందుగా బ్యాటింగ్‌కు దిగిన భారత్ జట్టు 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 176 పరుగులు చేసింది. విరాట్ కోహ్లీ 76, అక్షర్ పటేల్ 47 పరుగులు చేశారు. 177 పరుగుల విజయలక్ష్యంతో బరిలోకి దిగిన దక్షిణాఫ్రికా 8 వికెట్ల నష్టానికి 169 పరుగులు మాత్రమే చేయగలిగింది. హెన్రిచ్ క్లాసెన్ అత్యధికంగా 52 పరుగులు చేశారు. భారత్ తరఫున హార్దిక్ పాండ్యా మూడు వికెట్లు తీయగా, జస్ప్రీత్ బుమ్రా, అర్ష్ దీప్ సింగ్ చెరో రెండు వికెట్లు తీశారు. విరాట్ కోహ్లీ తన అద్భుతమైన ఇన్నింగ్స్ కు ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ అవార్డును అందుకున్నారు. జస్ప్రీత్ బుమ్రా - ప్లేయర్ ఆఫ్ ద

టోర్నమెంట్‌గా నిలిచాడు. భారత క్రికెటర్లలో విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ - రెండవ T20 ప్రపంచ కప్ విజయం తర్వాత T 20 ఇంటర్నేషనల్ నుండి రిటైర్మెంట్ ప్రకటించారు.

2024 T20 ప్రపంచ కప్‌ను గెలుచుకున్నందుకు భారత జట్టును రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధానమంత్రి అభినందించారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము సామాజిక మాధ్యమంలో మాట్లాడుతూ, ఎనలేనిని స్ఫూర్తితో, జట్టు క్లిష్ట పరిస్థితులలో అత్యుత్తమ నైపుణ్యం ప్రదర్శించిందన్నారు. ఫైనల్ మ్యాచ్‌లో ఇది అసాధారణ విజయమని ముర్ము పేర్కొన్నారు.

టీ20 ప్రపంచకప్‌లో అద్భుత విజయం సాధించినందుకు దేశం గర్విస్తోందని ఉప రాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖర్ సామాజిక మాధ్యమం ద్వారా తెలిపారు. టోర్నీ అంతటా టీమ్ ఇండియా అద్భుత ప్రతిభ కనబర్చడం జట్టు అంకితభావానికి, కృషికి నిదర్శనమని అన్నారు.

భారత క్రికెట్ జట్టును చూసి దేశం గర్విస్తోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తమ సందేశంలో పేర్కొన్నారు. ఈ మ్యాచ్ చారిత్రాత్మకమని పేర్కొన్నారు.

**NSD**

--------------------------

**KAH:AASHISH** **MP-I**
**30.06.2024**

**NEW NATIONAL MUSEUM OF INDIA**

Union Minister for Culture Gajendra Singh Shekhawat has asserted that the Yuga Yugeen Bharat Museum will stand as a testament to India's

rich heritage and it's unwavering spirit of progress. On the concluding day of the four-day Capacity Building Workshop on the Yuga Yugeen Bharat Museum in New Delhi yesterday, the Minister said that it would transcend the traditional museum experience, embodying the spirit of inclusivity. Mr Shekhawat added that it would be a museum of the people, by the people and for the people.

The new National Museum of India will come up at North and South Block as part of the Central Vista Redevelopment project that seeks to revamp India's central administrative area located near Raisina Hill in New Delhi. The museum will be spread over 1 lakh 54 thousand square metre area, making it the largest museum in the world. The Museum will be developed in collaboration with France.

Addressing the event , Secretary in the Ministry of Culture Govind Mohan said , this museum would showcase India's rich art, culture and heritage. He hoped that the upcoming museum would inspire the generations to come.

**KAH** **MP-II**

**30.06.2024**

**MORN. T 20 WORLD CUP**

India ended their 11-year wait for a global trophy when Rohit Sharma led Team India clinched the ICC Men's T20 cricket World Cup 2024 defeating South Africa by seven runs in a classic final at Kensington Oval last night. Opting to bat first, Virat Kohli's 76 and Axar Patel's 47 led India to a strong 176 for 7 in 20 overs, the highest score by any team in the final of a men's T20 World Cup. Chasing the target of 177 runs, South Africa could only score 169 runs losing eight wicket with the help of Heinrich Klaasen's 52 runs. For India, Hardik Pandya picked up three wickets while Jasprit Bumrah and Arshdeep Singh bagged two wickets each. Virat Kohli was daclared the Player of the Match award for his fabulous innings. Pacer Jaspreet Bumrah was awarded the Player of the Tournament for picking up 15 wickets in eight games with a bowling economy rate of below six.

This is India’s second T20 World Cup victory after they had won it in 2007 and first since winning the Champions Trophy in 2013. Two of India's greatest ever cricketer - Virat Kohli and Rohit Sharma - announced their retirement from T 20 International after the side's second T20 World Cup win. While Kohli announced his retirement minutes after the triumph,

India captain Rohit Sharma announced it in the official post match press conference.President, Vice President and Prime Minister have congrutulated the Indian team for winning the T20 World Cup 2024. President Droupadi Murmu in a social media post said, with the never-say-die spirit, the team sailed through difficult situations and demonstrated outstanding skills throughout the tournament. She added that it was an extraordinary victory in the final match. The President said, well done, Team India and we are proud of you. Vice President Jagdeep Dhankhar in a social media post, said, Bharat is elated by the spectacular victory of the Men in Blue in the T20 World Cup. He added that the stupendous performance by Team India throughout the tournament is a testament to their dedication and hard work. Prime Minister Narendra Modi in his message said the country is proud of the Indian Cricket Team. He added that this match was historic.
<><><>

CB/various sources/0435 HRS.

**KAH:KR** **MP-I**
**30.06.2024**
**GOYAL-TOBACCO FARMERS**

Union Minister for Commerce and Industry Piyush Goyal has assured to resolve all issues and protect the interests of Tobacco farmers and industry stakeholders. Addressing representatives of Tobacco farmers and industry representatives in Hyderabad last night, the minister also assured to make all efforts to waive the penalty on excess tobacco produced by the farmers. He urged the tobacco farmers to avail the Three per cent interest subvention facility under Agriculture Infrastructure Fund on the loans they take from the Banks at Nine percent interest rate. Stating that Prime minister Narendra Modi is very sympathetic towards the farmers, Mr Goyal said the Union government will do everything to protect the farmers interests. The Commerce Minister also announced that the period of validity of Farmers' Registration will be increased from the present One year to a period of 3 years from next crop season onwards. He also urged the farmers to register themselves on-line. However, the minister said, the off-line registration is also available for the benefit of small farmers. Parliament Member Purandheswari and senior officials and representatives of farmers and industry were present on the occasion.

**<><><>**

**M S LAKSHMI/HYDERABAD/MAIL/0552 HRS.**

**KAH:AASHISH MP-I**
**30.06.2024**

**MORN. PM-MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the 'Mann Ki Baat' programme on Akashvani at 11 AM today. It will be the 111$^{th}$ episode of the monthly radio programme. It will also be the first episode after Mr Modi assumed charge of the Prime Minister for the third consecutive time. The programme will be broadcast on the entire network of Akashvani and Doordarshan, AIR News website and newsonair mobile app. It will also be live streamed on the YouTube channels of the AIR News, DD News, PMO and Information and Broadcasting Ministry. Akashwani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

<><><>

**<>CB/0440 HRS**

**KAH:AASHISH MP-I**
**30.06.2024**

**CIVIL AVIATION - DELHI**

Union Ministry of Civil Aviation has said that fights originally scheduled to operate from Delhi Terminal 1 have been relocated to Terminals 2 and 3 of IGI Airport. In a social media post, the Ministry added that these flights commenced operations from the terminals 2 and 3 yesterday.

**<><><>**

**CB/0536**